# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 110 | వరంగల్ | గురువారం, 08 జనవరి 2026 | పేజీలు : 02




# అర్చక ఉద్యోగులపై వివక్ష వీడాలి

- ఒకే శాఖ.. ఒకే వేతన విధానం అమలు చేయాలి
- జాక్ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ
- బోడుప్పల్ జేఏసీ సమావేశంలో గళమెత్తిన నాయకులు
- దేవాదాయ శాఖలో అసమానతలు తొలగించాలీ
- డి.వి.ఆర్. శర్మ రాష్ట్ర జాక్ కన్వీనర్



**పాలకుర్తి వాణి, బోడుప్పల్ :** తెలంగాణ దేవాదాయ శాఖలో పని చేస్తున్న అర్చక ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అధికారులు ప్రదర్శిస్తున్న వివక్షను తక్షణమే వీడాలని, అందరికీ సమానంగా 'ఒకే శాఖ ఒకే వేతన' విధానాన్ని అమలు చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది. బుధవారం బోడుప్పల్లోని డి.బి.ఆర్ ఫంక్షన్ హాల్లో గట్టు శ్రీనివాసాచార్యులు (ప్రధాన కార్యదర్శి), రాజేశ్వర శర్మల అధ్యక్షతన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జేఏసీ నాయకులు గంగు ఉపేంద్ర శర్మ, డి.వి.ఆర్ శర్మ, రవీంద్ర చారి పాల్గొని మాట్లాడారు. అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్ నుండి కమీషనర్ కార్యాలయ సిబ్బంది వరకు అందరూ ట్రెజరీ ద్వారా వేతనాలు, పెన్షన్, హెల్త్ కార్డులు వంటి ప్రభుత్వ సౌకర్యాలు పొందుతూ 'రాజభోగాలు' అనుభవిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో దైవ సేవలో ఉన్న 40 శాతం మంది అర్చకులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్, అవుట్ సోర్సింగ్ పేరిట చాలీచాలని వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు అర్చకులు నెలకు రూ. 1500 కూడా పొందలేని దుస్థితిలో ఉన్నారని వారు గుర్తు చేశారు.

## నిధులున్నా అందని సంక్షేమం

అర్చక వెల్ఫేర్ బోర్డు వద్ద రూ. 236 కోట్ల మూల నిధి ఉన్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ నిధులపై వచ్చే వడ్డీని కూడా అర్చకుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా ప్రభుత్వ ఖజానాకు మళ్లిస్తున్నారని నేతలు ఆరోపించారు. రాష్ట్రంలోని 686 దేవాలయాల నుండి కోట్లాది రూపాయల కాంట్రిబ్యూషన్ వెళ్తున్నా, 6A, 6B, 6C కేటగిరీ దేవాలయాల అర్చకులకు మాత్రం వేతనాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక వెల్ఫేర్ బోర్డు మెంబర్ శ్రావణ కుమార చార్యులు, ఉద్యోగ సంఘం అధ్యక్షులు కృష్ణమాచారి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి సుమారు 623 మంది అర్చక ఉద్యోగులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇండ్లలో జనగామ ముందంజ

- కలెక్టర్ రిజ్వాన్ బాషా వెల్లడి

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష పై హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐ డి ఓ సి)లోని సమావేశ హల్ లో బుధవారం వరంగల్ జిల్లా ఇంచార్జి, మంత్రి, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరమ్మ ఇళ్ల పురోగతి మీద మాట్లాడుతూ.. జిల్లా ముందంజలో ఉందని, మంజూరు అయిన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేయడం వల్ల రాష్ట్ర స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని మంత్రివర్యులకు తెలిపారు.



# టెండర్ ద్వారా సోమేశ్వర ఆలయానికి రూ. రూ.3.38 లక్షల ఆదాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జనగాం జిల్లా పాలకుర్తి లో ని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిషేకము పూజ సామాగ్రి సామాగ్రి సప్లై చేయుటకు టెండర్ డ్రా ద్వారా రూ.3,38,000 ఆదాయం వచ్చినట్లు ఆలయం ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. బుధవారం ఆలయంలోని కల్యాణమండపంలో సీల్డ్ టెండర్, డ్రా ద్వారా నిర్వహించారు. ఆలయంలో అభిషేకము పూజ సామాగ్రి సామాగ్రి సప్లై చేయుటకు 38మంది షెడ్యూల్ కొనుగోలు చేయగా, నల్లగొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె భాస్కర్ డ్రా తీయగా డ్రా ద్వారా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సింగ శ్రీలత అభిషేకం సామాగ్రి సప్లై చేయుటకు డ్రా ద్వారా ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి వేదావతి, సర్పంచ్ కమ్మగాని విజయ, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది,టెండర్ దారులు పాల్గొన్నారు.

# అహంకారం తగ్గని కేటీఆర్

- **పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్**



పాలకుర్తి వాణి, జనగామ : అధికారం పోయిన అహంకారంతో కేటీఆర్ మాట్లాడుతున్నారని, తుపాకీ వెంకట్రాముడీ అవతారమెత్తి ఏది పడితే అది మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన గుణపాఠం చెప్తారని పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని కేటీఆర్ నిన్న జరిగిన సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండించారు.కేటీఆర్ గారు రాహుల్ గాంధీ గారిని "లీడర్ కాదు - రీడర్" అని వ్యాఖ్యానించడం ఆయన రాజకీయ అవగాహన లేనితనానికి నిదర్శనమని అన్నారు. రాహుల్ గాంధీ భారతదేశ ప్రజల కష్టాలను చదివే రీడర్, దేశంలో జరుగుతున్న ఓటు చోరీని గుర్తించిన రీడర్, దేశ భవిష్యత్తును మార్చబోయే రీడర్ అని వారు స్పష్టం చేశారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ "పల్లా రాజేశ్వర్ రెడ్డి... నీకు నిజంగా రాజకీయాల గురించి ఏమైనా తెలుసా..? కొనడం-అమ్మడం తప్ప ఇంకేమైనా తెలుసా?" అంటూ తీవ్రంగా ప్రశ్నించారు. పాలకుర్తి నుంచి మూడు సార్లు గెలిచిన మాజీ మంత్రి దయాకర్ రావు ని, ఒక సామాన్య కార్యకర్తలా కేటీఆర్ బండి పక్కన పరిగెత్తించి అవమానించినది మీరు కాదా? ఒక మాజీ మంత్రిని అగౌరవపరిచిన ఈ ఘటన బీఆర్ఎస్ అహంకారానికి నిదర్శనమని అన్నారు. సీనియర్ నాయకులు కడియం శ్రీహరిని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడటం అత్యంత విచిత్రంగా ఉందని, దశాబ్దాల అనుభవం ఉన్న నాయకుడిని, అనుభవం లేని వయసు రాజకీయంతో విమర్శించడం హాస్యాస్పదమని మండిపడ్డారు. జనగామకు నాయకుడిని తీసుకురావాలంటే మంచి వ్యక్తిత్వం, ప్రజల పట్ల గౌరవం ఉన్న నాయకుడిని తీసుకురావాలని పల్లా రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. కేటీఆర్ లాంటి వ్యక్తిని తీసుకువచ్చి జనగామ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని స్పష్టం చేశారు.జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మెన్ బనుక శివరాజ్ యాదవ్, మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచ రాములు, డాక్టర్ రాజమౌళి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వంగాల కళ్యాణి , సేవాదళ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి,అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వగలబోయిన యాదగిరి, RTA మెంబర్ అభి గౌడ్, దిశా సభ్యులు బక్క శ్రీను, PACS ఛైర్మెన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, కాగితాపురం మహేందర్ రెడ్డి, సర్వల నర్సింగ రావు, జిల్లెల్ల సిద్ధారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వంగాల మల్లారెడ్డి, చెంచారపు కరుణాకర్ రెడ్డి, చింతకింది మల్లేష్,తాజా మాజీ కౌన్సిలర్ గాదపాక రామచంద్రం, మంత్రి శ్రీశైలం, బృంగి భాస్కర్,గొలుసుల దుర్గేష్, వేముల మల్లేష్, కురుమ సంఘం నాయకులు జాయ మల్లేష్, NSUI జిల్లా నాయకులు తారీఖ్, నరేంద్ర, బోట్ల నర్సింగ్ రావు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు మేకల సమ్మయ్య,జొన్నగొని కిష్టయ్య, అర్జుల సుధాకర్ రెడ్డి, ఇప్పలగడ్డ సర్పంచ్ రాజు ,కళ్యాణం సమ్మయ్య, వనజా రెడ్డి,సక్కుబాయి, ఉమ మహేశ్వరి, అండాలు, మధు,మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ అజారుద్దీన్, గౌస్, నోముల రాజు, కట్ట కృష్ణా, లింగాల రాజేందర్ రెడ్డి,వార్డు అధ్యక్షులు విజయ్, స్టాలిన్, ఆజాం, మంతపురి ప్రకాష్ , పులిగిల్ల శివ, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సమక్షంలోనే ఆలేటి ఎల్లమ్మ తల్లి ఆదాయ వివరాలు వెల్లడించాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ శివారులో గల ఆలేటి ఎల్లమ్మ తల్లి నీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ,మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మారం రవి కుమార్ మాట్లాడుతూ అత్యంత మహిమగల శ్రీ ఆలేటి ఎల్లవ్వ జాతర సంక్రాంతి పండగకి జరుపుకోవడం ఆనవాయితీ , అని పండక్కి జిల్లాలోని, అదేవిధంగా పక్క జిల్లాల నుండి కూడా ప్రజలు తండోపతండాలుగా వస్తుంటారని అన్నారు. జాతర సమయంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో షాపులు నిర్వహించుకొనుటకు, బండి పార్కింగ్, కొబ్బరికాయల వేలం, ప్రసాదం వితరణ వేలం అదేవిధంగా హుండీ ఆదాయాలను గ్రామపంచాయతీ సర్పంచ్ సమక్షంలో నిర్వహిస్తుంటారు. గడిచిన చాలా సంవత్సరాల నుంచి అట్టి వివరాలు ప్రజల సమక్షంలో తెలపకుండా తప్పుదోవ పట్టిస్తూ గతంలో ఉన్న సర్పంచులు అట్టి డబ్బులని వారి దగ్గరినే ఉంచుకుంటున్నారని, అట్టి డబ్బులను ఆలేటి ఎల్లవ్వ పేరు మీద బ్యాంకులో అకౌంట్ ను ఏర్పాటు చేసి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం కూడా ఎల్లమ్మ జాతర రాబోతుందని, దానికంటే ముందే గత సంవత్సరం వరకు ఉన్న ఆదాయ వ్యయాలను లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈసారి జరిగే జాతర నిర్వహణ పనులు వేలం పాటలు అన్నీ కూడా సజావుగా జరిపించాలని ప్రస్తుత సర్పంచిని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు దేవసాని కృపాకర్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, జిల్లా నాయకులు మచ్చ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**పాలకుర్తి వాణి, జనగామ :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, నామినేషన్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.




# పెద్దవంగరలో వారాంతపు సంత

- **రేపటి నుంచే ప్రారంభం**
- **ఎక్స్ రోడ్డు సమీపంలో ఏర్పాటు**
- **వ్యాపారులు అధిక సంఖ్యలో తరలి రావాలి**
- **సర్పంచ్ పారిజాత సురేష్**



పాలకుర్తి వాణి, పెద్దవంగర : మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. రేపటి నుండి (ప్రతి శుక్రవారం) మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు సమీపంలో వారంతపు సంత ఏర్పాటుకు ఇటీవల నూతన పాలక వర్గం, గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ ఆధ్వర్యంలో తీర్మానం చేసింది. ఈ మేరకు పాలక వర్గం మండలంలో సంత ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మండల ప్రజలు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న సంత కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం సంత నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో సంతలు ఏర్పాటు చేసుకొని కావాల్సిన సరుకులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో రైతులు కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ స్థానికంగా వ్యాపార అభివృద్ధి చెందాలన్నారు. అధిక సంఖ్యలో వ్యాపారస్తులు తరలిరావాలని, అన్ని రకాల సరుకులను ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరారు.

# డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రేషన్ డీలర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు కోరారు. గత మే నెల నుండి సెప్టెంబర్ నెల వరకు చెల్లించవలసిన కేంద్ర ప్రభుత్వ కమీషన్ డబ్బులు నాగర్కర్నూల్, మహబూబ్నగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, సూర్యపేట మరియు మేడ్చల్ జిల్లాలకు ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదు. ఆయా జిల్లాలకు చెందిన రేషన్ డీలర్లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ జిల్లాలకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ కమీషన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాయింట్ కమీషనర్ రాథోడ్ సర్ ని కలసి విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు చెల్లించవలసిన కేంద్ర ప్రభుత్వ కమీషన్‌తో పాటు డిసెంబర్ నెలకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ కమీషన్ మొత్తాలను చెల్లించాలని అధికారులను కోరారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341